# రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం

(Rajiv Gandhi University of Knowledge Technologies)

వింధ్య, సి -4, ఐఐఐటి క్యాంపస్, గచ్చిబౌలి , హైదరాబాద్ – 500032

(Act 18 0f 2008) Telefax: 040-23001830

6-సంవత్సరాల సమీకృత బి.టెక్. డిగ్రీ విద్యాకార్యక్రమం

## ప్రవేశ ప్రకటన

నెం.1/అడ్మిషన్స్/ బి టెక్ తేదీ: 08.06.2012

రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం యొక్క మూడు ప్రాంగణాలు బాసర, నూజివీడు, ఆర్.కె.వ్యాలీ ( ఇడుపులపాయ) లోని 2012-2013 విద్యాసంవత్సరానికి 6-సంవత్సరాల సమీకృత బి.టెక్ డిగ్రీ విద్యాకార్యక్రమం మొదటి సంవత్సరంలో ప్రవేశంకోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. కొన్ని అదనపు సీట్లు అంతర్జాతీయ/ఎన్.అర్.ఐ. విద్యార్థులకు మరియు అంధ్ర రాష్ట్రేతర విద్యార్థులకు కూడా కేటాయించబడినవి.

**ప్రవేశానికి అర్హత:**

a) ప్రథమ ప్రయత్నంలో 2012 యస్.యస్.సి. లేదా దానికి సమానమైన పరీక్షలో రెగ్యులర్ విద్యార్థులుగా ఉత్తీర్ణులై ఉండాలి.

b) వయస్సు 31-12-2012 నాటికి 18 సంవత్సరాలు మించకూడదు. (SC/ST క్యాటగిరీ అభ్యర్థులకు 21 సంవత్సరాలు).

**దరఖాస్తు చేసుకొనే విధానం:**

దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా ఈ క్రింది పద్ధతుల్లో పంపవచ్చు.

**a)** RGUKT వెబ్ సైట్: అభ్యర్థి నేరుగా వెబ్ సైట్ **http://admissions2012.rgukt.in** ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.150/-, రిజిస్ట్రార్ , ఆర్.జి.యు.కె.టి. పేరు మీద హైదరాబాదులో చెల్లించే విధంగా అందుబాటులో ఉన్న ఆంధ్రాబ్యాంకు

లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ (SBH) లోనైనా లేక ఏ జాతీయ బ్యాంకునుండైనా క్రాస్డ్ డి.డి. ని ముందుగా తీసుకొని, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు

**b)** ఎ.పి. ఆన్ లైన్ : ఎ.పి. ఆన్ లైన్ సెంటరు ద్వారా రూ.150/- లతో పాటు సర్వీసు ఛార్జీల క్రింద రూ.15/- చెల్లించి ఎ.పి. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

సబ్మిట్ చేసిన దరఖాస్తు ఫారం ప్రింట్ అవుట్ తో పాటు డి.డి లేక ఏపి ఆన్ లైన్ రశీదును మరియు సర్టిఫికేట్ కాపీలను జతపరిచి రిజిస్ట్రార్ , ఆర్.జి.యు.కె.టి. వింధ్య, సి -4, ఐఐఐటిక్యాంపస్, గచ్చిబౌలి , హైదరాబాద్ — 500032, కి రిజిష్టర్డ్ పోస్టు / స్పీడ్ పోస్టు ద్వారా వెంటనే పంపించాలి.

ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు ప్రారంభ తేది : **11.06.2012** (ఉ.8.00 గం. నుండి)
ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది : **30.06.2012** (సా.8.00 గం. వరకు)
ఆన్ లైన్ దరఖాస్తుని ప్రింట్ చేసి పోస్టు ద్వారా చేర్చవలసిన చివరి తేది : **04.07.2012**

**నోట్**: ప్రభుత్వ లేఖ నెం. *4655/EC.2/2012-02*, తే *08-06-2012* ప్రకారం, ప్రవేశాలు 10వ తరగతి GPA ప్రకారం జరపబడతాయి. ఇంకనూ, నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు మున్సిపల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు వారి పదవ క్లాసు మొత్తం GPAకు, 'డిప్రవేషన్ స్కోరు'గా, 0.4 అదనపు GPA ప్రవేశ నిమిత్తం కలుపబడును.
మరిన్ని వివరాల కొరకు www.rgukt.in చూడండి లేక హెల్ప్ లైన్ ఫోన్ నెం.1100 (BSNL),18004251110 (టోల్-ఫ్రీ ),ఇ-మెయిల్-admissions2012@rgukt.in ద్వారా తెలుసుకోండి.

Sd/-

హైదరాబాదు

రిజిస్ట్రార్